# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

డిజిటల్ పత్రిక

ఆదివారం
18.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)





# రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన

## వాస్తవం డిజిటల్ పత్రిక

## ఆర్ఎన్ఐ అనుమతులున్న

## జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,

ఆర్థిక,సామాజిక,సాహిత్య

వ్యాసాలతోపాటు

ఇతర వార్తల కవరేజీ

సమాచారాన్ని పంపడానికి

# ఆహ్వానం

**8074124190**

**9618616110**




# మానసాని కృష్ణా రెడ్డి

## వాస్తవం,జనోదయ

## తెలుగు దినపత్రికల

## ప్రధాన సంపాదకులు

**Manasani Krishna Reddy**



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## పేదల ఇళ్లలో గృహజ్యోతి వెలుగులు
## గృహజ్యోతి లబ్ధిదారులకు
## జీరో బిల్లుల పంపిణీ



వాస్తవం : మోర్తాడ్ ప్రతినిధి

తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, అర్హులైన ప్రతి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మోర్తాడ్ మండల సుంకెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.సి. గంగాధర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని సుంకెట్ గ్రామంలో గృహజ్యోతి పథకం కింద విద్యుత్ బిల్లుల మాఫీ పొందిన లబ్ధిదారులకు పోస్టింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎం.సి. గంగాధర్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల పై విద్యుత్ భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా వందలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుంకెట్ గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు మల్లికార్జున్, ఎల్.ఐ. రాజేషుడు, ఎల్.ఎం. హరికృష్ణ,రామకృష్ణ. స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి జీరో బిల్లుల (పోస్టింగ్ కాపీలు)ను అందజేశారు. తమకు ఉచిత విద్యుత్ అందడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు విద్యుత్ శాఖ అధికారులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధారణ కుటుంబం నుంచి సరిహద్దుల సేవ కోసం



## దేశ సేవకు ముందడుగు –
## గ్రామ యువతకు స్ఫూర్తి
## పౌనూరు గ్రామ బిడ్డకు కేంద్ర
## కొలువు,ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

వాస్తవం : జైపూర్

గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఎస్సి జీడీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఐటీబీపీ (ఇండో – టిబెటన్ బార్డర్ పోలీస్) విభాగంలో కానిస్టేబుల్‌గా ఎంపికైన గోదారి శివమణిని పౌనూర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో, పౌనూర్ గ్రామ ఉపసర్పంచ్ మంథని బాలకృష్ణ చేతుల మీదుగా శివమణికి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. "సాధారణ కుటుంబం నుంచి వచ్చిన శివమణి, కఠిన శ్రమతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం మన గ్రామ గర్వకారణం. సరిహద్దుల్లో దేశానికి సేవ చేసే అవకాశం రావడం అభినందనీయం. శివమణి విజయం గ్రామంలోని మిగతా నిరుద్యోగ యువతకు ఒక గొప్ప ప్రేరణ,"అని కొనియాడారు. తమ కుమారుడు దేశసేవకు ఎంపికవ్వడం పట్ల శివమణి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సారయ్య, ఆర్మీసోల్జర్ శ్రావణ్ గౌడ్,రాకేష్, ప్రముఖులు, గ్రామ యువత, గ్రామస్తులు పాల్గొని శివమణికి అభినందనలు తెలియజేశారు.

# జి రాంజీ పథకాన్ని రద్దు చేయాల్సిందే

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి
## బూడిద గణేష్ డిమాండ్





వాస్తవం : మంథని

మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో వరి నాట్లు వేస్తున్న కూలీలతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి పార్లమెంటులో తమకున్న సంఖ్య బలంతో జి రామ్ జి పేరుతో పథకాన్ని పార్లమెంట్లో ఆమోదించుకున్నారని అన్నారు. 60శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఈ పథకంలో చెప్పారని అన్నారు. ఉపాధి పనులను కూలీలతో కాకుండా కాంట్రాక్టర్లకు అప్పజెప్పి యంత్రాల ద్వారా పనులు చేస్తారని అన్నారు. దీంతో గ్రామాల్లో కూలీలకు పని దొరికే పరిస్థితి లేదని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆసరగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం సరికాదని అన్నారు. కూలీల పని హక్కుకు భంగం కలిగిస్తున్న జిరాంజీ పథకాలు రద్దు చేయాల్సిందేనని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మేట్ రమేష్ తో పాటు కూలీలు పాల్గొన్నారు.

# శీతకన్నులో పేదోళ్ల బళ్ళు...!?

## 'ఉన్న'త పాఠశాలల్లో టీచర్ల పిల్లలు...?
## నేటికీ వివక్షకు గురవుతున్న దైన్య స్థితి

వాస్తవం : వరంగల్ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలలతో ప్రయివేటు విద్యా సంస్థలు పోటీ పడుతున్నాయి. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో నొక్కి చెప్పారు. ఆఅయినా సర్కారు బళ్ళు నేటికీ వివక్షకు గురవుతున్నాయి. ఉన్నోడికో నీతి లేనోడికో నీతి అన్న చందంగా కొందరు ఉపాధ్యాయులు పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చదివిస్తూ తాము పనిచేస్తున్న పాఠశాలల పట్ల పూర్తిగా వివక్ష వివక్ష చూపుతున్నారు. పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన కొందరు ఉపాధ్యాయులు పక్క చూపు చూస్తున్నారు. లక్షల్లో అడ్మిషన్లు, డొనేషన్లు తోపాటు ప్రతీ నెలా రూ. 4 నుంచి రూ. 6 వేలు ఫీజులు చెల్లిస్తున్నారు. అయితే పులిని చూసి నక్క వాత పెట్టుకున్న చందాన కొందరు మధ్య తరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పించి పడరాని కష్టాలు పడుతున్నారు. ప్రతీ ఏడు విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల చేత ఇంటింటికి ప్రచారం (క్యాం పేయిన్) నిర్వహిస్తూ పలు పాఠశాలల యాజమాన్యాలు పిల్లల తల్లిదండ్రులకు 'మాయ మాటలు' చెప్పి బుట్టలో వేసుకుని పిల్లల తల్లిదండ్రులను ఆడిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదిలావుంటే ప్రస్తుతం కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పోటీ పడి కృషి చేస్తున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. అంతేకాదు కొన్ని పాఠశాలలు ప్రయివేటు విద్యా సంస్థలతో పోటీ పడుతూ విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నారనే ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో సర్కారు బళ్లలో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కార్పొరేటర్ పాఠశాలలకు భిన్నంగా విద్యాబోధన కొనసాగుతోందనే ప్రచారం సర్వత్రా జరుగుతోంది. విద్యలో ఉన్నత ప్రమాణాలను పెంచడం కోసం ఉపాధ్యాయ బృందం విశేషంగా కృషి చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఉపాధ్యాయులు మాత్రం కొందరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించకుండా ప్రయివేటు విద్యా సంస్థలను ఆశ్రయించడాన్ని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదేం పద్ధతి...? "గవర్నమెంట్ టీచర్లు. గవర్నమెంట్ జీతాలు తీసుకుంటూ వాళ్ళ పిల్లల్ని ప్రయివేటు స్కూళ్ళకు పంపుడేంది." అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నమెంట్ స్కూళ్ళు బాగా డెవలప్ కావాలంటే అందరూ సర్కారు బళ్లలో చదువు కోవాల్సిందేనని. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఉదాసీనంగా అధికారులు... కార్పొరేట్ విద్యా సంస్థలు కొన్ని వ్యాపార దృక్పథంతో కొనసాగుతున్న నేపథ్యంలో పాఠశాలల పనితీరు విధానాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి సంబంధిత ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులు ఆయా పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్నా, బాధ్యత కలిగిన విద్యాశాఖాధికారులు ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవనే ఆరోపణలు అనేకం. ఈ నేపథ్యంలో ఉన్నత ప్రమాణాలు పడిపోతున్నాయి. దీంతో పిల్లల తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలలవైపు దృష్టి సారిస్తున్నారని పలువురు విమర్శించారు.

# అనుకూలించని రిజర్వేషన్లతో ఆగమవుతున్న అభ్యర్థులు

## జోగిపేట మున్సిపాలిటీలో గందరగోళం



వాస్తవం : అందోల్
ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో అభ్యర్థులు కంగుతున్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 20 వార్డులకు గాను శనివారం నాడు రిజర్వేషన్లు ఖరారు చేశారు. 20 వార్డుల లో రెండు మూడు రిజర్వేషన్లు తప్ప మొత్తం ఏ అభ్యర్థికి అనుకూలించకపోవడంతో అభ్యర్థులు ఆగమై పోతున్నారు. వారు ఆయా వార్డులను నమ్ముకొని ఇప్పటికే లక్షల రూపాయల ఖర్చు చేశారు. ఎలా రిజర్వేషన్ వస్తుందని భావించి తప్పకుండా నేనే గెలుస్తానని భావించి డబ్బులు ఖర్చు చేసి సైతం ఓటర్లను ఆకట్టుకుంటే తీరా రిజర్వేషన్లు అభ్యర్థుల నమ్మకాన్ని వమ్ము చేస్తూ తలకిందులు చేశాయి. దీంతో ఆయా వార్డులలోని అభ్యర్థులు పక్కవార్డులను వేతుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా తనవాడలో ఉన్న బలం పక్కవాడలో ఉండదని ప్రజలు భావిస్తున్నారు. అభ్యర్థి మంచివాడు అయితే మున్సిపల్ లో ఎక్కడైనా గెలుస్తాడని కొందరు అనుకుంటున్నారు. ఏది ఏమైనా అనుకూలించని రిజర్వేషన్లతో అభ్యర్థులకు గుదిబండ గా మారింది. ఇదిలా ఉండగా మున్సిపల్ చైర్మన్ ఓసి జనరల్ రిజర్వు రిజర్వ్ అయింది. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో గల 20 వార్డులలో రిజర్వేషన్లు ఈ కిందివిధంగా ఉన్నాయి. 17వ వార్డు ఎస్టీ జనరల్, 18 వ వార్డు ఎస్సీ మహిళ, 1,3, ఎస్సీ జనరల్, 4,10,11, బీసీ మహిళ, 13,15,16, బీసీ జనరల్, 5,6,9 ,12,14,19, ఓసి మహిళా, 2, 7,8 ,20, ఓసి జనరల్ గా ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకటించింది. ఇందులో జోగిపేట కంటే అందోలుకు ప్రాధాన్యత ఇచ్చారని తెలుస్తుంది, ఏది ఏమైనా జోగిపేటకు అన్యాయం జరిగిందని చెప్పిన చైర్మన్ మాత్రం జోగిపేట కి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నరు.

# నాలుగు రోజులపాటు విద్యుత్ అంతరాయం

## ఏఈ రాజ్ కుమార్



వాస్తవం : మనోహరాబాద్
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాలలో ఈరోజు నుంచి నాలుగు రోజులపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని ఏఈ రాజ్ కుమార్ అన్నారు. 11KV ములుగు,సేఫ్ కూల్,పుష్పగిరి,శ్రేయాన్స్,ఏవిఎస్టి ఫీడర్ల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు.కొండాపూర్,ముప్పిరెడ్డిపల్లి గ్రామాలతోపాటు పారిశ్రామిక వాడలో మరవత్తుల దృష్ట్యా విద్యుత్ కోత విధిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.వినియోగదారులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు ప్రత్యామ్నాయంగా జాగృతి

## కవితతో... లబ్ధి పొందిన నేతలే ప్రస్తుతం విమర్శించడం సిగ్గుచేటు

## మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా చాటుతాశీ

## జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి
రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు ప్రత్యామ్నాయంగా జాగృతి ఎదుగుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలు యదేచ్చగా కొనసాగుతుండగా, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినట్లు విమర్శించారు. పార్టీలో ముఖ్య నేతలుగా ఎదిగిన కొందరు అందినంత దోచుకుని కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించినట్లు ఆరోపించారు. అలాగే గత ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందగా, ప్రజా కోర్టులో వారి చర్యలు ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి సత్తా చాటనుండగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో తమ పార్టీ దీటుగా రూపుదిద్దుకోనున్నట్లు చెప్పారు. అయితే 42 శాతం రిజర్వేషన్ పేరుతో బీసీలకు కాంగ్రెస్ ద్రోహం తలపెట్టగా, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను చైతన్యం చేస్తామని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని, రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు తగిన బడ్జెట్ కేటాయించడంతోపాటు అన్ని రంగాల్లో రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా గతంలో తమ పార్టీ అధినేత కల్వకుంట్ల కవితతో ప్రయోజనం పొందిన వారే ప్రస్తుతం ఆమెను విమర్శిస్తుండడం సిగ్గుచేటని వివరించారు.

# మున్సిపాలిటీ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ

## అధికారికంగా వెల్లడించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



వాస్తవం : భూపాలపల్లి
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం ఐడీఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా...ఆయన మాట్లాడుతూ, 30 వార్డులకు గాను ఎస్టీ -- 2, ఎస్సి -- 6, బిసి -- 7, అన్ రిజర్వ్ -- 15 స్థానాలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ఎస్టీ వార్డుల్లో 1 మహిళకు,ఎస్సి వార్డుల్లో 3 మహిళలకు,బిసి కేటాయించిన 7 స్థానాల్లో 3 మహిళలకు, అన్ రిజర్వ్ 15 స్థానాల్లో 8 మహిళలకు రిజర్వేషన్లు కేటాయించినట్లు వివరించారు.రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ మధ్య లాటరీ పద్ధతి లో నిర్వహించామని, ఈ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా సాగిందని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ బొప్పాపూర్ దిశగా భవిష్యత్ కార్యాచరణ



## బొప్పాపూర్ గ్రామాన్ని సందర్శించిన అక్బర్ పేట భూంపల్లి ఎంపీడీఓ మరియు ఎంపీవో

వాస్తవం : దుబ్బాక
బొప్పాపూర్ లో అక్బర్ పేట భూంపల్లి ఎంపీడీఓ మరియు ఎంపీవో గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ తో కలిసి పర్యటించారు.గత కొన్ని రోజులుగా గ్రామంలో నిర్వీర్యంగా ఉన్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు.గ్రామంలో నిరుపయోగంగా ఉన్న దంపు యార్డు, పల్లె ప్రకృతి వనం, శ్మశానవాటిక పెండింగ్ పనులు , క్రీడా ప్రాంగణం పరిశీలించారు.నూతనంగా మంజూరైన 10,000 మొక్కల నర్సరీ పనులను ప్రారంభించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.స్వచ్ఛ బొప్పాపూర్ కి అందరూ కట్టుబడి ఉండాలని స్వచ్ఛత వైపు గ్రామ ప్రజలు అడుగులు వేయాలని కోరారు.గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం అభినందనీయం అని అధికారులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజి రెడ్డి , వార్డు సభ్యులు హరికృష్ణ గౌడ్, యువకులు లింగం, నరేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే క్రీడలకు ప్రోత్సాహం

**గ్రామీణ స్థాయి క్రీడాకారులు ప్రతిభ చూపేలా పోటీల నిర్వహణ**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**సీఎం కప్ పోటీలు ప్రారంభం**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

విద్యార్థి దశ నుంచే క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సీఎం కప్ పోటీల ప్రారంభం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి ప్రారంభించారు. అంబేద్కర్ చౌక్ నుంచి నేతన్న విగ్రహం వరకు విప్, ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒలింపిక్స్ లో దేశం నుంచి ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. సీఎం కప్ పేరిట రాష్ట్రంలోని గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. వివిధ క్రీడ విభాగాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుంచి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తుందని వివరించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు, శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తుందని, యువత, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ, ఉపాధి కల్పించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో ఎక్కువ పతకాలు సాధించాలి...జిల్లాలోని విద్యార్థులు, యువత సీఎం కప్ పోటీల్లో పాల్గొని ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్ లను తక్కువ ఉపయోగించాలని, క్రీడలు, మైదానాల్లో ఎక్కువ సమయం గడపాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడంతో శారీరక దారుఢ్యం, పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుందని తెలిపారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీ సిరిసిల్లలో మొదలై జిల్లాలోని అన్ని మండలాల్లో సాయంత్రం వరకు పూర్తి అవుతుందని తెలిపారు. జిల్లా నుంచి విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేలా జిల్లా క్రీడల, విద్యా శాఖ ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో మొత్తం 34 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి.. రాష్ట్రస్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు. అన్ని క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించి జిల్లా నుంచి టీమ్ లను వచ్చే నెలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వివరించారు. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ లెవల్లో ఈ నెల 17 నుంచి 22 వ తేదీ వరకు, మండల, మున్సిపాలిటీ జోనల్ లెవెల్ లో ఈ నెల 28 నుంచి 31 వరకు, జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 9 నుండి 12వ తేదీ వరకు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 20 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, తదితరులు, యువతి యువకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు బకాయి పడిన జీతాలు వెంటనే ఇవ్వాలి

**సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**
**జిల్లా కలెక్టర్ హైమావతి కి వినతిపత్రం అందజేత**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు, ముంపు గ్రామాల పరిధిలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి పడిన ఆరు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హైమావతి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మున్సిపల్ లో, ముంపు గ్రామాల పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరూ దళిత, బహుజన వర్గాలకు చెందిన వారిని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ పట్టణానికి సేవ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వివక్ష పాటించకుండా కార్మికులందరికీ న్యాయం జరిగేలా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. పనిచేస్తున్న కార్మికులందరూ గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న రోజువారి కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని అన్నారు. కార్మికులందరూ మున్సిపల్ ని ఆధారం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని, ప్రత్యామ్నాయంగా ఆర్థిక వెసులుబాటు లేదని అన్నారు. 10 సంవత్సరాల దాటిన కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేదని మున్సిపల్ అవసరం కోసం వారిని వినియోగించుకుంటున్నారు. కానీ సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు. పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల పరిధి లొ పనిచేస్తున్న 33 మంది గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని అన్నారు. గతంలో సిఐటియూ ఒత్తిడి ఫలితంగా వేతనాలు వచ్చిన మరల ఆరు నెలలు బకాయి పెట్టారని అన్నారు. మున్సిపల్ జీఓ ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అమలు చేయాలని సర్వస్వం కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని ముంపు గ్రామాల కార్మికులకు జీతాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో విధులు బహిష్కరించి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# రోడ్డు భద్రతపై అవగాహన



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మూడ పల్లి గ్రామంలోని రైతు వేదిక భవనంలో ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అరైవ్ అండ్ అలైవ్ థీమ్ సూచనలతో రోడ్డు భద్రత పై ప్రజలందరు పాటించేలా అవగాహన కల్పించారు. యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్ అండ్ హాట్ స్పాట్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల పరిషత్ అధికారి బండి ప్రదీప్ కుమార్, మూడపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చిలుక మల్లీశ్వరి- అంజిబాబు, వార్డు సభ్యులు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజాపక్షం'

## ప్రజాపక్షం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నత్తి మల్లేష్ ముదిరాజ్

వాస్తవం : మనోహరాబాద్



ప్రజల కోసం ప్రతిక్షణం పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు 'ప్రజాపక్షం' పత్రిక పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు కళ్ళకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్,నవీన ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ సత్యనారాయణ లు అన్నారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తన క్యాంపు కార్యాలయంలో బిజెపి నాయకులు కుమ్మరి నాగరాజు,శివరాంలతో కలిసి ప్రజాపక్షం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రజాపక్షం పత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అనిల్ యాదవ్,నేతికుంట సత్యనారాయణ,వీరబోయిన శివకృష్ణ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తులకు, భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1732 వ రోజుగా శనివారం వేములవాడ రాజన్న ఆలయం వద్ద 150మంది పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాతలుగా నామాల రవళి పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న లు నామాల మోహన్ -పద్మ దంపతులు,వీరి కుమారుడు చిరంజీవి నామాల అక్షయ్, శాశ్వత దాతలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్, ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు, పాత సంతోష్, ప్రతాప నటరాజు, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, గొండ ప్రసాద్,దురిశెట్టి నాగరాజు,గొట్టం శ్రీనివాస్,నామాల మోహన్- పద్మ, నామాల అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు స్థలాలను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్


వాస్తవం : వేములవాడ



వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు స్థలాలను రాజన్న సిరిసిల్ల జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు.చందుర్తి మండలంలో మూడపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి, చందుర్తిలో వేర్ హౌస్ గోదాం కోసం, వేములవాడ మండలంలోనిమర్రిపల్లి గ్రామంలో రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి, వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి వద్ద బీసీ భవన్ నిర్మాణానికి రెవెన్యూ అధికారులతో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థలాలు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో స్థలాలకు సంబంధించిన నక్షాలు పరిశీలించి అధికారులతో చర్చించారు. ఈ పరిశీలనలో వేములవాడ ఆర్ డి ఓ రాధా బాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ లు భూపతి, అబూబాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్

వాస్తవం : మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రం ఆడిటోరియంలో 129 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు సామాజిక న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో పెళ్లయిన నవ వధువులకు ఆరు నెలలకు ముందే కళ్యాణ లక్ష్మి చెక్కు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రాబోయే రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గానికి మరిన్ని నిధులు తెచ్చి రాష్ట్రంలోనే డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎమ్మార్వో కృష్ణవేణి,ఆర్ ఐ శరత్ చంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ సర్పంచ్ రామ్ లాల్ , కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, గంధసిరి అంబరీష , అఫ్జల్ , కాలం రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయులు జయంతి



వాస్తవం : వేములవాడ

దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ తెలుగు భాష, జాతి వైభవాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన విజయనగర సామ్రాజ్య వీరుడు, అఖండ భారత మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయులు 555 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం శ్రీకృష్ణదేవరాయులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...శ్రీకృష్ణదేవరాయులు పాలనలో విజయనగర సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకున్నదని,దేశ భాషల్లో తెలుగు భాష పై ఔన్నత్యాన్ని చాటారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత,అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒంటరితనంను జయించి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడు

వాస్తవం : చిగురుమామిడి




తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించారు.చదువుకోవడానికి సహకరించే వారు ప్రోత్సహించే వారు ఎవరు పక్కన లేకపోయినప్పటికీ ప్రభుత్వ హాస్టల్, అంబేద్కర్ స్టడీ కేంద్రాల్లో చదివి గ్రూపు 3 ఉద్యోగం సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన నవాబుపేట గ్రామానికి చెందిన ఎడెల్లి శ్రీనివాస్ యువకుడు.కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీ 2022లో గ్రూప్-3 నోటిఫికేషన్ కు విడుదల చేసింది.ప్రిలి మ్స్ పరీక్ష 2024లో రాయగా 2025లో ఫలితాలు వెల్లడించారు.ఈ ఏడాది ధ్రువ పత్రాలు పరిశీలన అనంతరం ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. తమ గ్రామానికి చెందిన యువకుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.శ్రీనివాస్ చిన్నప్పటినుండే చదువుపై ఎంతో మక్కువతో కష్టపడి చదువుకొని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఉండే పుస్తకాలను ఉపయోగించుకొని ఎన్నో కోచింగ్లు తీసుకొని నిరంతరం శ్రమపడి ప్రభుత్వ హాస్టల్లో చదువుకొని స్టడీ సెంటర్లో కోచింగ్ తీసుకొన్నాడు.అలాగే ప్రభుత్వం ఇచ్చే ఉచిత కోచింగ్ లు కూడా తీసుకొని ఎంతో కష్టపడి గ్రూప్- 3 ఉద్యోగాన్ని సాధించాడు.ఈనెల 16వ తారీఖున హైదరాబాదులోని శిల్పకళా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాడు.ఈ సందర్భంగా పలువురు ఏడెల్లి శ్రీనివాస్ ను అభినందిస్తున్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



వాస్తవం : సిరిసిల్ల
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడుకు చెందిన బైకెని ప్రభాకర్(40) అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబీకుల వివరాల ప్రకారం రూ.30 లక్షల అప్పు చేసి అప్పు తీర్చలేక శుక్రవారం మధ్యాహ్నం గ్రామ శివారులో గడ్డి మందు తాగడంతో సమీపంలో ఉన్న గ్రామస్తులు చూసి పరిస్థితి విషమించడంతో అంబులెన్స్ సహాయంతో సిరిసిల్ల వైద్యశాలకు తరలించి చికిత్సలు చేస్తుండగా శనివారం మృతి చెందాడు.మృత్యునికి భార్య శ్రీలత, అఖిలేష్ (10) విగ్నేష్ (7)ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# దేశ రక్షణ బలగాలకు ఎంపికైన యువకులు





## అభినందించిన యువ ఫౌండేషన్

వాస్తవం : వేములవాడ
యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది కేంద్ర బలగాలైన సి ఐ ఎస్ ఎఫ్ కి వేములవాడ కి చెందిన రాహుల్, బోయినపల్లి కి చెందిన నిఖిల్ ఎస్ ఎస్ బి కి ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ....దేశ సేవ కు ముందుకు రావటం దేశ పౌరుని ప్రథమ కర్తవ్యమని, ఉద్యోగాలు పొందిన యువకుల కష్టపడి ఉద్యోగం పొందారని, యువతకు నా వంతు సహకారం అందిస్తూ దేశ సేవకోసం యువకులను తీర్చి దిద్దటం నాకు ఎంతో ఆనందం కలిగిస్తుందని, భవిష్యత్తు లో మరికొంత మందిని దేశ సేవకు పంపించి తల్లి తండ్రుల రుణం, దేశం రుణం తీర్చుకుంటానని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులను అభినందించారు.

# వెంకట్రావుపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం




వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ
క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో సర్పంచ్ మచ్చ అరుణ యాదగిరి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమం శనివారం చేపట్టారు.ఈ సందర్భంగా జూలపల్లి విద్యుత్ శాఖ ఏఈ హరీష్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు ప్రజల వద్దకు నేరుగా వెళ్లి, వారి కరెంటు సమస్యలను (తక్కువ వోల్టేజ్, లూజ్ వైర్లు,బిల్లుల సమస్యలు ,ట్రాన్స్ఫార్మర్ లో లోపాలు వంటివి తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమం. నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం,వినియోగదారులకు భరోసా కల్పించడమే ముఖ్య ఉద్దేశం.విద్యుత్తు సమస్యలపై ప్రజల ఫిర్యాదులు నేరుగా తెలుసుకోవడం పరిష్కరించడం జరుగుతుందని ,, లోఓల్టేజ్ సమస్యలు , బిల్లుల సమస్యలు ట్రాన్స్ఫార్మర్ మరమత్తులు ,చెట్లు కొమ్మలు తొలగింపు, వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలందించడం, విద్యుత్ శాఖ పై నమ్మకం పెంచడం, సమస్యలు ఉన్నవారు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవచ్చు అని , 1912 ట్రోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా సంప్రదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నేరేడుగోమ్మ సాగర్ రావు,లైన్మెన్ మొగిలి,జేఎంఎల్ అరవింద్,మచ్చ యాదగిరి, ఉప సర్పంచ్ పర్లపల్లి రవి, మంద స్వామి,వేల్పుల సందీప్, రేచావేని మల్లయ్య, కొమ్మ భూమయ్య, వార్డ్ మెంబర్లు, కారోబార్ ఆంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వ సేవలు

## ఆత్మకూర్--దామెర పాస్టర్ల ఐక్య క్రిస్మస్ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



వాస్తవం : ఆత్మకూర్
కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వ్యక్తి కి సహకారం అందిస్తుందని,ప్రజలందరిపై ఏసుప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. అక్కంపేట గ్రామంలోని ఐపీసీ చర్చ్ పాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మకూర్--దామెర మండలాల పాస్టర్ల ఐక్య క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం, సంక్షేమం అందించే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు.అనంతరం అక్కంపేట గ్రామానికి చెందిన 11వ వార్డు సభ్యురాలు సిలువేరు కవిత--ప్రసంగి దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, అధైర్యపడవద్దని, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ
## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్పి జెండా ఎగరవేస్తాం
## టిఆర్పి జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిఆర్పి జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దప ల్లి మాతా శిశు కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగుల కు పండ్లు పంపిణీ చేశారు.అలాగే స్వచ్ఛందంగా రక్తదా నం కార్యక్రమం నిర్వహించి,రక్తదానం ఒకరి ప్రాణదా నంతో సమానమని నాయకులు పేర్కొన్నారు.అనంతరం పెద్దపల్లి బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీని బలోపేతం చేసే దిశగా మండలాల వారిగా అధ్యక్షులను నియమించారు. పెద్దపల్లి మండల అధ్యక్షుడిగా మెరుగు చందర్‌ను, ధర్మారం మండల యువజన అధ్యక్షుడిగా నెరువట్ల నరేష్‌ను నియమించినట్లు ప్రకటించారు. అలాగే ఇతర పార్టీల నుంచి వచ్చిన మహిళలను జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ ఆధ్వర్యంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీల హక్కుల కోసం పుట్టిన పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుంటామని తెలిపారు. ప్రజలు ఆలోచించి టిఆర్పి పార్టీకి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ పోటీలు

## విజేత గుడివాడ ఇండియన్స్

వాస్తవం : చిగురుమామిడి

క్రికెట్ సందడి అంతా ఇంతా కాదు 12 జట్లు భరిలో నిల్చొని టోర్నమెంట్ ని మరింత రంజింప జేశాయి.చిగురు మామిడి మండలంలోని నవాబుపేటలో గత ఆరు సంవత్సరాల నుండి నవాబుపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గ్రామ యువకులు నిర్వహిస్తారు.కానీ ఇంతకు ముందులా కాకుండా ఈసారి పెద్ద ఎత్తున టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.సంక్రాంతి సెలవులు ఏడు రోజుల్లో 12 జట్లు పాల్గొన్నాయి.సంక్రాంతి రాగానే క్రికెట్ పండగ గ్రామంలో మొదలవుతుంది క్రికెట్ ని గ్రామ క్రీడాకారులు ఒక పండగల జరుపుకుంటారు.గ్రామంలో ఉన్న ప్రతి ఒక యువకుడు భాగస్వాములు అవుతారు.వివిధ ప్రాంతాల్లో ఉన్నప్పటికీ అందరు ఈ సందర్భంగా కలుసుకొని క్రికెట్ ఆడడం విశేషం.ఎంతో క్రమ శిక్షణతో పోటీల నిర్వహణ చేస్తారు.విద్వేషాలు లేకుండా గొడవలు లేకుండా ఒక మంచి స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా స్ఫూర్తితో నిర్వహించుకుంటారు. కాగా శనివారం ఫైనల్ మ్యాచ్ జరుగగా తుది సమరానికి గుడివాడ ఇండియన్స్,రెడ్బుల్స్ జట్లు పోటీపడగా గుడివాడ ఇండియన్స్ జట్టు రెడ్బుల్స్ జట్టు పైన గెలుపొందింది.మొదట బ్యాటింగ్ చేసిన గుడివాడ ఇండియన్స్ 14 ఓవర్లలో 109 పరుగులు చేసింది.110 పరుగుల లక్ష్యసాధనలో రెడ్ బుల్స్ జట్టు లక్ష్యాన్ని చేరుకోలేక ఓటమిపాలు అయింది.గుడివాడ ఇండియన్స్ జట్టు బౌలర్స్ ఎంతో కట్టుదిట్టమైన బౌలింగ్ వేయడంతో రెడ్బుల్స్ బ్యాటర్లు పెవిలియన్ దారి పట్టారు.దీంతో ఓటమిపాలయ్యారు.కాగా కొండి మ్యాచ్ లో ఉత్తమ శ్రీధర్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి గ్రామ సర్పంచ్ రజిత రాజు,వార్డు మెంబర్లు వేణు,రఘు బాబు,రాణా ప్రతాప్,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,సింగిల్ విండో ఛైర్మెన్ కూతురు రవీందర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శేటీ సంపత్.ప్రముఖ పిల్లల వైద్యుడు కొండి సప్త ఋషి,పలువురు నాయకులు టోర్నీ నిర్వాహకులు బోయిని సాగర్,సంతోష్,సురేందర్, శ్రీనివాస్,సాయి కృష్ణ క్రీడాకారులు అభిమానులు తదితరులు పాల్గొని ఇరు జట్లకు ట్రోఫీలతో పాటు నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.



# ఎల్లారెడ్డిపేటలో బీజేపీ బూత్ నిర్మాణ్ అభియాన్ మండల కార్యశాల సమావేశం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రామచంద్ర రెడ్డి అధ్యక్షతన బూత్ నిర్మాణ్ అభియాన్ మండల కార్యశాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న బీజేపీ బూత్ కమిటీలు బలంగా పనిచేయాలని సూచించారు. కార్యకర్తల సమన్వయంతో బూత్ కమిటీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మరింత పటిష్టం చేసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయిలో గెలుపు సాధిస్తే ఏ ఎన్నికైనా సులువుగా గెలిచే అవకాశం ఉంటుందన్నారు.రాబోయే ఫిబ్రవరి 11వ తేదీ నుండి ఏప్రిల్ 6వ తేదీ వరకు బూత్ కమిటీ సభ్యుల వివరాలను పార్టీ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో పంపించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి బూత్ కమిటీ సమగ్ర ఓటర్ డేటాను సిద్ధం చేసుకొని, స్థిరమైన ప్రచారం చేయడంతో పాటు పోలింగ్ రోజు పూర్తి సంసిద్ధతతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఇలా చేసినట్లయితే బూత్ కమిటీ మరింత బలపడుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సింగరవేణి కృష్ణ హరి యాదవ్, కన్వీనర్ బాలకృష్ణ గౌడ్, ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాల గౌడ్, మహేష్ గౌడ్, చింతల లహరి, అంతడుపుల తిరుపతి, కిరణ్ నాయక్, మానుక కుమార్, నరసయ్య, జోహార్, గణేష్ నాయక్, సృజన్, మహేష్, వెంకటేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలలో గోవులకు వైద్య పరీక్షలు



వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపురం గోశాలలో ఉన్న గోవులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు.శ్రీ రాజరాజేశ్వర స్వామికి సంబంధించిన కోడెలకు కరీంనగర్ ల్యాబ్ వైద్య బృందం మెడికల్ టెస్టులు నిర్వహించారు.ఈసందర్భంగా గోవుల నుండి బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తము ల్యాబ్‌కు పంపారు.ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి స్వయంగా గోశాలకు వెళ్లి పరిశీలించారు. గోవుల ఆరోగ్య సంరక్షణపై తగిన సూచనలు ఇచ్చారు.

# లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు/డివిజన్ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మున్సిపల్ వార్డు,డివిజన్ లను రిజర్వేషన్ వారీగా కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని 3 మున్సిపాలిటీలు,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 124 వార్డులలో 50 శాతం మహిళలకు కేటాయిస్తున్నట్లు,వీటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఖరారు చేశామని అన్నారు.పెద్దపల్లి,మంథని,సుల్తానాబాద్ మున్సిపాలిటీల వార్డు సంఖ్య లో మార్పులు లేకపోవడంతో గత ఎన్నికల మాదిరిగానే ఎస్సి,ఎస్టీ,బీసీ లకు సీట్లను రిజర్వు చేశామని,రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60 కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి,ఎస్టీ సీట్లు,బీసి సీట్లను బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కేటాయింపులు చేపట్టామని అన్నారు.పెద్దపల్లి,మంథని,సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రోటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ వార్డుల కేటాయింపు ఉంటుందని,రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య పెరిగినందున రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉండవచ్చని అన్నారు.ఎస్సీలకు రామగుండం లో 13,పెద్దపల్లిలో 4,మంథని లో 2,సుల్తానాబాద్ లో 2,ఎస్టీలకు రామగుండం లో 1,పెద్దపల్లిలో 1, మంథని లో 1,సుల్తానాబాద్ లో 1, బీసీలకు రామగుండం లో 16,పెద్దపల్లిలో 13,మంథని లో 3,సుల్తానాబాద్ లో 4 స్థానాలు రిజర్వ్ అయ్యాయని అన్నారు.అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ,మున్సిపల్ కమిషనర్లు,వెంకటేష్,రమేష్,మనోహర్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# నేడే రామన్నపేట్ అయ్యల గుట్ట రాజన్న జాతర

## వైభవంగా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు



**వాస్తవం : వేల్పూర్ ప్రతినిధి**

వేల్పూర్ మండలంలోని రామన్నపేట్ గ్రామంలో అయ్యలగుట్ట పై వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం ఆదివారం (జనవరి 18న) అత్యంత వైభవంగా జరగనుంది. శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ అమావాస్యను పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.ఉదయం 9:30 గంటలకు గ్రామంలోని శివాలయం నుండి అయ్యలగుట్ట వరకు చిన్న పల్లకి సేవ ఊరేగింపు. అభిషేకం దర్శనాలు స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణ అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు.మధ్యాహ్నం 12:00 గంటలకు సాంప్రదాయబద్ధంగా బలి కార్యక్రమం నిర్వహణ.మధ్యాహ్నం 12:30 నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ (సత్రం) ప్రారంభం. ఎడ్లబండ్ల అయ్యల గుట్ట చుట్టూ ఎడ్లబండ్లతో 'చిన్నశావ' ప్రదక్షిణ కార్యక్రమం ఉంటుంది. రాత్రి 7:30 గంటలకు మహిళల మంగళహారతులు భజన కళాకారుల కోలాటాల మధ్య 'పెద్దశావ' (పెద్ద పల్లకి సేవ) ప్రారంభమవుతుంది. ఈ ఊరేగింపు రాత్రంతా కొనసాగి, సోమవారం తెల్లవారుజామున 4:30 గంటలకు తిరిగి శివాలయానికి చేరుకోవడంతో జాతర ముగుస్తుంది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి,స్వామివారి కృపకు పాత్రులు కావాలని,జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరింది.

# నాయకత్వ లక్షణాలకు క్రీడలు దోహదం

## ఎమ్మార్వో రాములు




**వాస్తవం : రాజేంద్రనగర్**

విద్యార్థులకు కావలసిన సామాజిక బంధాలతో పాటు నాయకత్వ లక్షణాలకు క్రీడలు ఎంతో దోహదపడతాయని రాజేంద్రనగర్ మండల ఎమ్మార్వో బొమ్మ రాములు అన్నారు. శనివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సీఎం క్రీడా పోటీల జ్యోతి ర్యాలీని డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ శంకర్ రాథోడ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ ర్యాలీని శివరాంపల్లి హైస్కూల్ నుండి 294 పిల్లర్ నెంబర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలకు వ్యక్తిగత వృద్ధి, జీవన నైపుణ్యాలు, సామాజిక సంబంధాలతో నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారానే లభిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మండల పరిధి లో జనవరి 28 నుండి 31 వరకు, శాసనసభ నియోజకవర్గ పరిధి లో ఫిబ్రవరి 3 నుండి 5 వరకు, ఫిబ్రవరి 9 నుండి 12 వరకు జిల్లా స్థాయిలో పలు విభాగాల్లో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనాలనుకునేవారు ఆన్లైన్లో మాత్రమే పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. కనుక విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జాతీయస్థాయిలో సర్టిఫికెట్లు పొందిన క్రీడాకారులకు ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్, రాజేంద్రనగర్ జోనల్ ఇంచార్జ్ గంగ్య నాయక్, స్థానిక నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యూనియన్ నాయకుల సుదర్శన్, వెంకటయ్య, యాదగిరి, జనార్ధన్ చారి, ఉపాధ్యాయులు సరళమ్మ, నరసింహ చారి, సుధాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**వాస్తవం : శంకరపట్నం**



శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్యగిరీంద్రస్వామి వారి జాతర పోస్టర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.శనివారం ఆయన ఆలయ సన్నిధిలో ఈ పోస్టర్ ను ఆలయ చైర్మన్ కోరం రాజిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు.అంతకు ముందు ఆలయంలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శఠగోపం పెట్టి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్, ఆలయ అర్చకులు శేషం మురళీధరస్వామి,ధర్మకర్తలు రామగిరి తిరుమల, ఎం.లక్ష్మణ రావు, మీస రవీందర్, తాడిచెర్ల తిరుపతి, కె.రత్నం, ఎడ్ల తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు తాడిచర్ల తిరుపతి, కవ్వ పద్మ, గట్టు తిరుపతి, సదానందం, గొట్టె మధు తదితరులు పాల్గొన్నారు.

# కుంట ఆక్రమణపై విచారణ చేపట్టిన అధికారులు



**వాస్తవం : మనోహరాబాద్**

మనోహరాబాద్ మండల్ చెట్లగౌరారం గ్రామ శివారులోని మాక్సిన్ కుంట ఆక్రమణకు గురైందని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు శనివారం విచారణ చేపట్టారు.గ్రామానికి చెందిన కొంతమంది బడా బాబుల సహకారంతో రియల్టర్లు ప్రభుత్వ స్థలాలు,కుంటలను కబ్జా చేస్తున్నారన్న ఆరోపణలు,ఫిర్యాదులు రావడంతో ఇరిగేషన్ ఏ ఈ విజయ్,ఆర్ ఐ దీక్షిత్ లు రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కుంటను సర్వే చేసి ఆక్రమణకూ పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ భూములపై నిఘా ఉంచి వాటిని కాపాడుతామని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు,నాయకులు శ్రీహరి గౌడ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించాలి



**వాస్తవం : దౌల్తాబాద్**

గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు.శనివారం దౌల్తాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. పారిశుద్ధ పనుల నిర్వహణ , వీధి దీపాల ఏర్పాటు అంశాలపై సభలో చర్చించారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, అంగన్వాడి భవనం, గ్రామపంచాయతీ భవన నిర్మాణం తదితర పనుల కోసం తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోజ్, ఉప సర్పంచ్ శ్యామవ్వ, వార్డు సభ్యులు పాల్గొన్నారు..

# కోనాపూర్ సర్పంచ్ ను సన్మానించిన బాల్యమిత్రులు



**వాస్తవం : దౌల్తాబాద్**

దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ సర్పంచ్ అందే రుక్మిణి రాజిరెడ్డి ని శనివారం చిన్ననాటి బాల్యమిత్రులు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య, పబ్బా అశోక్, జిల్లా శ్రీనివాస్ కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# ప్రాణ నష్టం జరగలేదు



సీఐ హెచ్. ప్రభాకర్

వాస్తవం : జూబ్లీహిల్స్

యూసఫ్ గూడా డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం ) శ్రీకృష్ణ నగర్‌లో బాలాజీ స్వీట్ షాప్ సందులోని ఎ డమవైపు 5వ గల్లీలో సయ్యద్ ఘౌస్ ఇంట్లో రెండో అంతస్తులో కిరాయికి ఉంటు ప్రముఖ ఛానల్ వి6 వెబ్ సైట్‌లో సీనియర్ ఎడిటర్‌గా పనిచేస్తూన్న 30 సంవత్సరాల వయసున్న సాంబశివారెడ్డి (తండ్రి వెంకటేశ్వర రెడ్డి) శనివారం వారి నివాసంలో వాషింగ్ ఏరియాలో టాప్-లోడ్ శామ్‌సంగ్ వాషింగ్ మెషీన్‌ను ఉపయోగిస్తున్న సమయంలో వాషింగ్ మిషన్ యంత్రం మోటారు వైఫల్యం కారణంగా అకస్మాత్తుగా అసాధారణ శబ్దం చేసిందని,దీని ఫలితంగా వాషింగ్ ఏరియాలో షార్ట్ సర్క్యూట్ సంభవించిందని మంటల సంఘటనలో ప్రాణ నష్టం జరగలేదు, ఎవరికీ గాయాలు కాలేదు, అని జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్ పోలీస్ స్టేషన్ సీఐ ( స్టేషన్ హౌస్ ఆఫీసర్) హెచ్.ప్రభాకర్ మీడియాకు ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. తాను స్వయంగా సంఘటన స్థలానికి(శ్రీకృష్ణ నగర్) వెళ్లి వివరాలు తెలుసుకున్నానని ప్రకటనలో తెలిపారు సీఐ హెచ్.ప్రభాకర్.

# ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపిక

## 25న వరంగల్ లో ఇండియన్ ఐకాన్ పురస్కారం అందుకోనున్న బొంగు మల్లేశం యాదవ్



వాస్తవం : గంభీరావుపేట

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన యువరైతు మహానంది అవార్డు గ్రహీత, బొంగు మల్లేశం యాదవ్ ఎంపికయ్యారు. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్ లో ఈ నెల 25న ఇండియన్ ఐకాన్ పురస్కారం తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారు ప్రధానం చేయనున్నారు. గత కొంతకాలంగా సేంద్రియ వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులతో దాదాపు 20 రకాల కూరగాయల సాగు చేస్తూ రాణిస్తున్నందుకు వారి సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశామని సంస్థ నిర్వాహకులు తెలిపారు.ఈ అవార్డు కు ఎంపిక కావడం పై మిత్రులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సాగు త్రాగునీటికి ప్రాధాన్యం

## ఎమ్మెల్యే మందుల సామేలు




వాస్తవం : అడ్డగూడూరు

తుంగతుర్తి నియోజకవర్గంలో రైతులకు సాగు, ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు వెల్లడించారు.రైతులకు యాసంగిలో సాగునీటి ఇబ్బందులు లేకుండా శ్రీరాంసాగర్ జలాలతో చెక్ డ్యాంలు నింపుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. శనివారం సాయంత్రం బిక్కేరు వాగుపై అడ్డగూడూర్ మండల పరిధిలోని ధర్మారం చెక్ డ్యాం శ్రీరాంసాగర్ జలాలతో నిండి అలుగు పోస్తుండడాన్ని రైతులతో కలిసి సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలుసుకాబట్టే చెక్ డ్యాం లు నింపేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎమ్మెల్యే సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు చెక్ డాంలలో నీళ్లు తగ్గి యాసంగిలో పంటలకు ఇబ్బందులు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్న వేళ ఎమ్మెల్యే రైతు కాబట్టే సమస్య తలెత్తకుండా శ్రీరాంసాగర్ నీళ్ళతో చెక్ డాంలు నింపుటకు ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాన్ని రైతులు ఎమ్మెల్యేను అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ మేకల మేరీ ఆనంద్, ఉపసర్పంచ్ కత్తుల నరేష్,రైతులు ఏర్వ విజయ్ కుమార్ రెడ్డి, బొమ్మగాని లక్ష్మయ్య, కత్తుల గంగయ్య , లాదినేని పూర్ణచందర్, దాసరి బిక్షం,తాడోజు లక్ష్మణాచారి, నీలగిరి శ్రీనివాస్, బండి శ్రీను తదితరులు ఉన్నారు.

# పార్టీ మారితే "హీరో"లు -జెండా మోస్తే "జీరో"లంటా

## సీనియర్ క్యాడర్ పై చాడీల మోత -కొత్త వాళ్లకు అందలాల కూతంట

## కాంగ్రెస్ పార్టీ "కట్టర్ క్యాడరు కొద్ది రోజుల్లో పక్క పార్టీకి పయనమంటూ "లుకలుకలు"



వాస్తవం : మందమర్రి

శనివారం జనవరి 17, చెన్నూరు నియోజకవర్గం మంచిర్యాల జిల్లా లోని మందమర్రి ,రామకృష్ణాపూర్ ,జైపూర్ , భీమారం ,కోటపల్లి మండలాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ క్యాడర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి సరైన ప్రోత్సాహం ,ఆదరణ కరువై నిరాశ -నిస్పృహలకు లోనై ,వారి బాధ ఎవరికి చెప్పుకోవాలో.. అర్థం కాక అయోమయంలో పడ్డారు. సీనియర్ల పరిస్థితి నేడు "చెప్పుకుంటే సిగ్గు పోయే -చెప్పుకుంటే ప్రాణం పోయే అన్నట్టుగా ఉందంటున్నారు,పేరుకే సీనియర్లం కానీ ,పెత్తనమంత పార్టీ మారి కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికే ఆదరణ దక్కుతుందంటు అభిప్రాయ పడుతున్నారు. గత బిఆర్ఎస్ పార్టీలో వారిదే పెత్తనం ,నేడు కాంగ్రెస్ పార్టీలో వారిదే పెత్తనం చూస్తూ.. ఉంటే గుండె తరుక్కుపోతుందంటున్నారు సీనియర్లు, గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో వారి ప్రవర్తన వల్ల ఎన్నో సార్లు అవమానపాలైనం .అయినా.. పార్టీ బలం కోసం కొత్త ,పాత లేకుండా అందరూ కలవాలని కలిసాం సంతోషమే కానీ.. పాత క్యాడర్ పై కొంతమంది చాడీలు చెప్తున్నారు. వీరు ఆయన మనిషి, వీరు ఈయన మనిషి, ఈయనను నమ్మకూడదంటూ.. లేనిపోని మాటలు చెబుతూ.. సీనియర్లను పెద్ద లీడర్లకు దూరం చేస్తున్నారు.ఆనాడు కాంగ్రెస్ పార్టీ కి భారీ మొత్తంలో సభ్యత్వం నమోదు చేసింది మేం కాదా? భారత్ జోడో యాత్రలో మేం పాల్గొనలేదా? బిఆర్ఎస్ పాలనలో కేసుల పాలైంది మేము కాదా? ఏండ్ల కాలం నుండి జెండా మోసినందుకు అవమానాల పాలు చేస్తారా..?అంటూ ..ఆవేదన చెందుతున్నారు సీనియర్లు, పార్టీ ప్రోగ్రాములు చేస్తే చిల్లి పైసా.. కూడా ఇవ్వట్లేదు పెద్ద లీడర్లంటూ.. పట్టణంలో పార్టీని పట్టుకొని ఉన్నందుకు జేబులో నుండి పైసలు ఖర్చు చేస్తూ.. అప్పుల పాలవుతున్నామంటున్నారు కొంతమంది లీడర్లు, ఇప్పటికే కొంతమంది కాంగ్రెస్ "కట్టరు క్యాడర్ కొద్ది రోజుల్లో పార్టీకి దూరమై.. పక్క పార్టీకి వెళ్లడానికి రెడీగా ఉన్నారు. అసలు ఏం నడుస్తుంది చెన్నూరు కాంగ్రెస్ పార్టీలో అనేది ఎందుకు అర్థం చేసుకోలేకపోతున్నారు ఈ నాయకులంటూ.. మేధావులు ,ఆలోచనపరులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా.. చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అధిష్టాన నాయకులు, సీనియర్ -జూనియర్ నాయకులను అందరినీ పిలిపించి వారి అభిప్రాయాలను, ఆలోచనలను తెలుసుకొని, వారి మధ్యలో ఉన్న అపోహలను తొలగించి, అందరికీ నచ్చే విధంగా.. పార్టీని పది కాలాలపాటు కాపాడే విధంగా ఆలోచన చేయాలంటూ.. దీన్ని ఇలానే వదిలిపెడితే.. పార్టీ మనగడకే ప్రమాదంగా మారుతుందని, పార్టీ సీనియర్ నాయకులు, మేధావులు ,విద్యావేత్తలు ,మహిళలు ,సబ్బండ వర్గాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల ప్రకటనల కోసం సంప్రదించండి 8074124190 వాస్తవం

# ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న ఆల్కహాల్ వినియోగం

## ఎంత తాగినా ప్రమాదమే ప్రజారోగ్యంపై ఆల్కహాల్ ఘోర ప్రభావం

వాస్తవం : గోదావరిఖని

డాక్టర్ ఈ. మీనాలోచిని.ఫిజిషియన్ గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి.గోదావరిఖని పట్టణంలో మద్యపానం కారణంగా ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లివర్ వ్యాధులు, కడుపు రక్తస్రావం, గుండె సమస్యలు, మద్యం ఉపసంహరణ కేసులు రోజురోజుకు పెరుగుతున్నట్లు సమాచారం.పోలీస్ రికార్డులు, ఆసుపత్రి వర్గాల ప్రకారం రోడ్డు ప్రమాదాలు, కుటుంబ కలహాలు, దాడుల కేసుల్లో ఎక్కువ శాతం మద్యపానం ప్రధాన కారణంగా మారుతున్నాయి. అయితే అధికారికంగా ఈ కేసులు ప్రమాదాలు లేదా సాధారణ వైద్య సమస్యలుగా నమోదు కావడంతో మద్య ప్రభావం బయటకు రావడం లేదని వైద్యులు చెబుతున్నారు.25 నుంచి 45 ఏళ్ల వయస్సు గల యువతలోనే లివర్ ఫ్యాటీ వ్యాధి, సిరోసిస్ వంటి తీవ్రమైన సమస్యలు బయటపడుతున్నాయని డాక్టర్లు వెల్లడిస్తున్నారు. ఇది చిన్న వయసులోనే మద్యానికి అలవాటు పడటం, దీర్ఘకాల వినియోగానికి నిదర్శనంగా భావిస్తున్నారు.ఎంత మోతాదులో మద్యం తీసుకున్నా పూర్తిగా సురక్షితం కాదు. ఎంత తాగామన్నదానిపై నష్టం ఆధారపడి ఉం టుంది.



అని డాక్టర్ మీనాలోచిని స్పష్టం చేస్తున్నారు. అయినా మోస్తరు మద్యపానం సుర క్షితం అనే అపోహ ప్రజ ల్లో బలంగా కొనసాగు తోంది.సామాజిక అపహాస్యం భయంతో చాలా మంది ఆలస్యంగా చికిత్సకు వస్తుండ టంతో పరిస్థితి మరింత తీవ్రమవుతోందని డాక్టర్లు హె చ్చరిస్తు న్నారు. చివరి దశలో ఆసుపత్రికి చేరడం వల్ల ప్రాణాపాయం పెరుగుతోందని అంటున్నారు.అక్రమ మ ద్యం, కల్తీ సారా కూడా మరో పెద్ద ముప్పుగా మా రిందని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. విష మద్యం కారణంగా అకస్మాత్తుగా అనారోగ్యం పాలైన ఘటనలు అప్పుడప్పుడు వెలుగులోకి వస్తున్నాయి.ఈ నేపథ్యంలో గోదావరిఖని పట్టణంలో మద్యం వినియోగాన్ని ప్రజారో గ్య సమస్యగా పరిగణించి, అవగాహన కార్యక్రమాలు, కఠిన నియంత్రణలు, డీ-అడిక్షన్ కేంద్రాల విస్తరణ చేప ట్టాలని వైద్యులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. మద్యం నియంత్రణపై ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో గోదావరిఖని పట్టణం తీవ్ర సామాజి క, ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరి స్తున్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

వాస్తవం : మాడుగులపల్లి

మాడుగుల పల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మూడు గ్రామ పంచాయతీలలో గజలాపురం, కల్వలపాలెం,పాముల పహాడ్ గ్రామపంచాయతీ వర్కర్లను తొలగించడంతో ఎంపీడీవో కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ధర్నాకి ముఖ్యఅతిథిగా జిల్లా సిఐటియు అధ్యక్షులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బిఆర్ఎస్ పార్టీ మరియు డివైఎఫ్ఐలు మద్దతు తెలిపాయి. ఈ ధర్నాలో సిఐటియు మండల అధ్యక్షులు రొండి



శ్రీనివాస్, మండల గ్రామ పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు కొండేటి నరసయ్య, పుల్లెంల శ్రీకర్, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారుడు పోకల రాజు, పోలాగోని కృష్ణ , జక్కలి నాగరాజు, జక్కలి ఇందిరా ,నాంపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి భారీ షాక్...

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నేత నాయకులు బోనాల శివ ఆధ్వర్యంలో పలువురులు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణ బిజెపి పార్టీకి మున్సిపల్ ఎన్నికల ముందు భారీ షాక్ తగిలింది.బిజెపి వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి, రాజన్న యూత్ అధ్యక్షుడు బోనాల శివ బిజెపిపార్టీ కి రాజీనామా చేసి సుమారు 150 మందితో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు.

# చందుర్తికి చేరిన సిఎం కప్ టార్చ్ ర్యాలీ




వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలానికి సిఎం కప్ 2026 క్రీడా టార్చ్ ర్యాలీ శనివారం సాయంత్రం చేరింది.గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభ ను వెలికితీసే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం కప్ 2026 క్రీడా పోటీలకు సంబంధించిన ర్యాలీ చందుర్తి మండలానికి చేరడంతో అధికారులు, స్థానిక సర్పంచ్ పులి సత్యం, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సి ఎం కప్ టార్చ్ నిర్వహించడం జరుగుతుందని, యువత మేల్కొని క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు.

# మంథని మున్సిపాలిటీ చైర్మన్,కౌన్సిలర్ ఎలక్షన్ ల రిజర్వేషన్ లు ఖరారు




## మున్సిపాలిటీ వార్డువైస్‌గా రిజర్వేషన్లు

వాస్తవం : మంథని

మున్సిపల్ చైర్మన్ బి.సి జనరల్,ఒకటో వార్డు ఎస్టి,రెండో వార్డు ఎస్సీ జనరల్,మూడో వార్డు జనరల్,నాలుగో వార్డ్ ఎస్సీ మహిళ,ఐదో వార్డు జనరల్,ఆరో వార్డు జనరల్ మహిళ,ఏడో వార్డు జనరల్ మహిళ,ఎనిమిదో వార్డు జనరల్ మహిళ,తొమ్మిదో వార్డు జనరల్ మహిళ,పదో వార్డు బీసీ జనరల్,పదకొండవ వార్డు బీసీ జనరల్,పన్నెండవ వార్డు బిసి మహిళ,పదమూడవ వార్డ్ జనరల్ ఈ విధంగా మంథని మున్సిపాలిటి రిజర్వేషన్లు నిర్దేశించబడ్డాయి.

# మైనర్ బాలికను వేధిస్తున్న బాలుడిపై కేసు నమోదు

వాస్తవం : చందుర్తి




ఇన్స్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలిక కి అసభ్యకరమైన మెసేజ్ లు చేస్తూ, ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న మైనర్ బాలుడు పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మైనర్ బాలుడు తన ఇన్స్టాగ్రామ్ ఐడి నుండి మైనర్ బాలిక ఇన్స్టాగ్రామ్ ఐడి కి అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ, తనను ప్రేమించాలని లేదంటే తన తల్లిదండ్రులకు తన గురించి అసభ్యకరంగా చెప్తానంటూ బెదిరిస్తున్నడని మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఎవరైనా సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ అమ్మాయిలను వేధించినట్లు ఫిర్యాదు అందినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

# సీఎం కప్పు జ్యోతి ప్రజ్వాలను వెలిగించి, ర్యాలీని ప్రారంభించిన అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్

వాస్తవం రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రం లో సీఎం కప్పు కు స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదే శానుసారము రాష్ట్రం లో సి.ఎం కప్ 2025 టార్చ్ ర్యాలి 2 వ ఎడిషన్ కార్యక్రమము పెద్దపల్లి జిల్లా రామగుండము నియోజక వర్గము హెడ్ క్వార్టర్లో రామగుండం శాషనసభ్యులు ప్రారంబించి అంతర్గాం మండలముకు పంపిచగా అంతర్గాం మండలములో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అద్వర్యంలో ఇట్టి టార్చ్ ని వెలిగించి ర్యాలిని కొనసాగించారు.ఈ కార్యక్రమం టిటిఎస్ ప్రభుత్వ పాఠశాల నుండి ప్రారంబమై అంతర్గాం చౌరస్తా వరకు ర్యాలి నిర్వహించారు,. మొదటగా అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ జ్యోతిని వెలిగించి ర్యలిని ప్రారంబించారు.ఈ సందర్భంగా అంతర్గం తహసిల్దార్ మాట్లాడుతూ 44 క్రిడాంశాలను గ్రామ స్థాయిలో , మండల స్థాయిలో , నియోజక వర్గ స్థాయిలో , జిల్లా స్థాయిలో తర్వాత ఫైనల్ గా రాష్ట్ర స్థాయిలో నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అంతర్గాం చౌరస్తాలో ర్యాలి ముగించి పాలకుర్తి, ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు మండలాలకు ఇట్టి టార్చ్ ర్యాలీని జిల్లా క్రిడాధికారి సురేష్ కు అప్పగించారు. అలాగే ఈ క్రిడ విభాగంలో ఏ అంశాలు ఉంటాయో తెలుపుతూ44 క్రిడాంశాల వివరములు: గ్రామ స్థాయి క్రిడలు17 -- 22 జనవరి 2026 (6 రోజులు) మండల / యు ఎల్ బి ఎస్ క్రిడల28 -- 31 జనవరి 2026 (4 రోజులు) అసెంబ్లీ స్థాయి క్రిడలు 3 -- 5 ఫిబ్రవరి 2026 (3 రోజులు) జిల్లా స్థాయి క్రిడలు9 -- 12 ఫిబ్రవరి 2026 (4 రోజులు) రాష్ట్ర స్థాయి క్రిడలు20 -- 23 ఫిబ్రవరి 2026 (4 రోజులు జరుగుతాయని తూము రవీందర్ పటేల్ తహసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తూము అంతర్గాం తహసిల్దార్ రవీందర్ పటేల్, ఎంపీడీవో తిరుపతి ఎంపీఓ బైరవేణు మాధవ్, గిరిధవార్లు సంకెడ శ్రీమన్, గుంట రమేష్, అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శోభ, వివిధ క్రిడ సంఘల అధ్యక్ష, కార్యదర్శులు, మండలంలోని అన్ని పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు, యువకులు గరిమెళ్ళ సాయికుమార్,ప్రణీత్ గౌడ్, తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## వేములవాడ డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కోటి 30 లక్షలు మంజూరు



### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ డివిజన్ సంఘం నాయకులు

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

వేములవాడ డివిజన్ కేంద్రంలో భారత రత్న, ఆధునిక భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం నిర్మాణానికి గాను రూ.1 కోటి 30 లక్షలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ మరియు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను అంబేద్కర్ సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి, స్వీట్లు పంచుతూ, పటాసులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి రోజున ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అతి తక్కువ సమయంలోనే నిధులు మంజూరు చేయించి అంబేద్కర్ భవనం నిర్మాణానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేములవాడ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# వీటీఏడీఏ పనుల్లో వేగం పెంచాలి

### శివరాత్రి జాతరలోగా పూర్తి చేయాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : వేములవాడ

కోరుట్ల బస్ స్టాండ్ నుంచి చెక్కపల్లి చౌరస్తా రోడ్డు, తిప్పాపూర్ నుంచి ఆలయం వరకు రోడ్డు విస్తరణ, గుడి చెరువు సుందరీకరణ, నాంపల్లి గుట్ట వద్ద సుందరీకరణ పనుల పరిశీలన...వీటీఏడీఏ పనుల్లో వేగం పెంచాలని, శివరాత్రి జాతరలోగా పూర్తి చేయాలని అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వీటీఏడీఏ ఆధ్వర్యంలో వేములవాడ లో చేపట్టిన పనులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు.ముందుగా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి చౌరస్తా మార్గంలో వీటీఏడీఏ నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించగా, నేడు క్షేత్ర స్థాయిలో రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణంతోపాటుగా మురుగు కాలువల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పనులు శివరాత్రి జాతరలోగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత పాటిస్తూ, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.వేములవాడ ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి.వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయ వరకు





రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయ వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. రోడ్డు వెంట కాలినడకన వెళ్లి తనిఖీ చేశారు.ప్రధాన రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విస్తరణ పనులు, అభివృద్ధి పనులపై ప్రతి రెండు రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. శివరాత్రి లోగా మెజార్టీ పనులు పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.బిగుడి చెరువు బండ్ పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ గుడి చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆలయ గుడి చెరువు వద్ద టూరిజం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. చెరువు ప్రవేశ ద్వారం నుంచి మొదలు చివరి వరకు ఏర్పాటు చేసిన విగ్రహాలు, విద్యుత్ దీపాలు, మొక్కలు, ఫౌంటెన్ అన్నింటినీ కాలినడకన తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పనికి సంబంధించి మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో చేసిన పనులను చూసి అధికారులకు పలు సూచనలు చేశారు. తుది దశ పనులను వేగంగా పూర్తి చేసి పట్టణ ప్రజలు, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.నాంపల్లి గుట్ట పై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం.వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గుట్ట త్వరలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నాంపల్లి గుట్టపై ప్రసాదం కౌంటర్ సమీపంలో పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. పనుల పురోగతి పరిశీలించి.. జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్ కు పలు సూచనలు చేశారు.భక్తులకు ఆహ్లాదం పంచేందుకు పనులు.. అలాగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాన్ని, ఇతర పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్ డి ఓ రాధాబాయి, పబ్లిక్ హెల్త్ డీఈ వరుణ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, టీపీఓ అన్వార్ ఆర్ అండ్ బి ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు. టీపీఓ అన్వార్, తదితరులు పాల్గొన్నారు.